## క్లుప్తంగా

### మహనీయుల జాతర పోస్టర్లు విడుదల



కొల్లాపూర్: జిల్లా కేంద్రంలో 26న బీఎస్పీ ఆధ్వర్యంలో నిర్వహించే మహనీయుల జాతర పోస్టర్లను ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో పోస్టర్లను ఆ పార్టీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు బొల్లి కురుమయ్య మాట్లాడుతూ అంబేడ్కర్, పూలే ఆశయాలను కొనసాగిద్దామన్నారు. మహనీయులను స్మరించుకునేందుకే జాతర నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతరకు బహుజనులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అంజి, నాయకులు ప్రశాంత్, బాలకృష్ణ, దర్గస్వామి, హరిబాబు, మధు, నాగరాజు, రాజేష్, బాలు, దాసు తదితరులు ఉన్నారు.

### పూర్వ విద్యార్థులకు సన్మానం



కల్వకుర్తి రూరల్: మండలంలోని తాండ్ర పాఠశాల పూర్వ విద్యార్థులు రవి, హనుమంతు గీతం యూనివర్సిటీలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఆదివారం పాఠశాలలో వారిని మిత్రులు సన్మానించారు. కార్యక్రమంలో రాము, ఆనంద్, శ్రీను, పరమేష్, శేఖర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు



కల్వకుర్తి రూరల్: మండలంలోని కురుమిద్దలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని ట్రాక్టర్ రివర్స్ గేర్ పోటీలు నిర్వహించారు. మొత్తం 10 ట్రాక్టర్లు పాల్గొన్నాయి. గ్రామానికి చెందిన కొప్పు గణేష్ 100 మీటర్లను ఒక నిమిషం 14 సెకండ్లలో లక్ష్యాన్ని చేరుకున్నారు. గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి విజేతకు రూ.5000 రూపాయల బహుమతిని అందజేశారు. రెండో స్థానంలో మహేష్ ఒక నిమిషం 28 సెకండ్లలో గమ్యాన్ని చేరాడు. గ్రామ మాజీ సర్పంచ్ విజయభాస్కర్, భాస్కర్, ట్రాక్టర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

### నిత్యావసర సరుకులు పంపిణీ



కల్వకుర్తి రూరల్: సియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ మక్బూల్ నివాసం వద్ద ఆదివారం పేద ముస్లింలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో షానవాజ్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాదృక్పథం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయూబ్‌ఖాన్, నిరంజన్ పాషా, మహమూద్, జుబేర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### బస్సు సౌకర్యం కల్పించండి

పాన్‌గల్: బీటీ రోడ్డు ఉన్న ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సును నడిపిస్తామని ఒక పక్క పాలకులు, మరొపక్క అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం వారు ఇచ్చిన హామీలు అమలు కాక గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని కొత్తపేట గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం ఉన్న ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో గ్రామస్తులు, విద్యార్థులు మూడు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తోంది. మాందాపూర్ గ్రామం వరకు నడిచి వెళ్లి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని మంత్రి జూపల్లి దృష్టికి, ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి ఇబ్బందులు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



కొల్లాపూర్ రామమందిరంలో హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు



వెల్దండ పాండురంగనాయక దేవాలయంలో పంచాంగ శ్రవణం చేస్తున్న పురోహితులు



కల్వకుర్తి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో..

# వైభవంగా ఉగాది వేడుకలు

- విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం
- ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

సాక్షి, నెట్‌వర్క్: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా తెలుగు సంవత్సరాది ఉగాది వేడుకలను ప్రజలు ఆదివారం వైభవంగా నిర్వహించుకున్నారు. ఇంటింటా తయారు చేసిన షడ్రుచుల పచ్చడితో పాటు పిండివంటకాలను ఆరగించారు. విశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాతలు దేవతామూర్తుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి సాగు పనులకు శ్రీకారం చుట్టారు. కొత్త బట్టలు ధరించి కొత్త సంవత్సరంలో అంతాశుభం కలగాలని దేవుడిని ప్రార్థించారు. అచ్చంపేటలోని శ్రీశైలం ఉత్తర ద్వారమైన ఉమామహేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి అభిషేకం, అర్చనలు, అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. కొల్లాపూర్‌లో రామమందిరంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. పలు చోట్ల క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. బిజినేపల్లి, తెలకపల్లి, కల్వకుర్తి, కోడేరు, తాడూరు, బల్మూరు, లింగాల, ఉప్పునుంతల, తిమ్మాజిపేట, పెంట్లవెల్లి, ఊర్కొండ, పెద్దకొత్తపల్లి, చారకొండ, వెల్దండలలో పంచాంగ శ్రవణానికి ఆయా మండలాల ప్రజలు హాజరయ్యారు.




అచ్చంపేట భ్రమరాంబ ఆలయంలో పంచాంగ శ్రవణం



తెలకపల్లి మండలం గౌరారంలో..



తాడూరులో హాజరైన గ్రామస్తులు



తిమ్మాజిపేట మండలం పోతిరెడ్డిపల్లిలో..



పెంట్లవెల్లిలో బహుమతులు అందజేస్తున్న హనుమాన్ యూత్ యువకులు



ఊర్కొండపేటలో..



బిజినేపల్లి మండలం వెల్గొండలో..



ఉప్పునుంతల కేదారేశ్వరాలయంలో..



అచ్చంపేట భక్తమార్కండేయ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



బిజినేపల్లి మండలం పాలెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో..



కోడేరులో..



తాడూరు మండలం సిర్సవాడలో ..



లింగాల రామాలయంలో..



బల్మూర్‌లో..

## ఆదరణకు నోచుకోని క్రీడా ప్రాంగణాలు



లింగాలలో నిరుపయోగంగా ఉన్న క్రీడామైదానం

లింగాల: క్రీడాకారుల సౌకర్యార్థం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు ఆదరణ కరువై నిరుపయోగంగా మారాయి. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో రూ.లక్షలు వెచ్చించి క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారు. ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన సరైన నిర్వహణ లేకపోవడంతో మైదానంలో పిచ్చిమొక్కలు, చెట్ల పొదలు, గడ్డి, అలందర్శనమిస్తున్నాయి. ఆడుకునేందుకు వీలులేకుండా పోయిందని క్రీడాకారులు వాపోతున్నారు. క్రీడాకారులకు సౌకర్యాలు కూడా కల్పించకపోవడంతో గ్రామీణ క్రీడాకారులు ఆడేందుకు ఆసక్తి చూపడం లేదు. ప్రస్తుతం ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలపై అశ్రద్ధ కనబర్చడంతో ఖాళీ బోర్డుకే కన్పిస్తున్నాయి. ప్రభుత్వ స్పందించి క్రీడా ప్రాంగణాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించి వాడుకలోకి తీసుకురావాలని క్రీడాభిమానులు, స్థానికులు కోరుతున్నారు.

## బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్లు విడుదల



వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న గ్రామస్తులు, భక్తులు

ఉప్పునుంతల: మండల కేంద్రంలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను, కరపత్రాలను ఆదివారం స్థానిక కేదారేశ్వరాలయంలో గ్రామస్తులు, భక్తులు ఆవిష్కరించారు. సీతారామచంద్రస్వామి కల్యాణంతోపాటు రథోత్సవం, పలురకాల పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పెద్ద జంగిరెడ్డి, అనంతరెడ్డి, చిన్న జంగిరెడ్డి, వెంకట్‌రెడ్డి, చంద్రారెడ్డి, జనార్దన్‌రెడ్డి, నారాయణ్‌రెడ్డి, అచ్యుతారెడ్డి, రామచంద్రయ్య, తిర్పతయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కారు, డీసీఎం ఢీ: వ్యక్తికి గాయాలు

నాగర్‌కర్నూల్ క్రైం: కారు, డీసీఎం ఢీ కొనడంతో వ్యక్తికి స్వల్పగాయాలైన ఘటన జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తెలకపల్లి మండలం గౌతంపల్లి గ్రామానికి చెందిన యాదిరెడ్డి కారులో గ్రామం నుంచి నాగర్‌కర్నూల్ వస్తుండగా ఎస్పీ కార్యాలయం సమీపంలో డీసీఎంను వెనుక నుంచి ఢీకొన్నది. ఎయిర్ బెలూన్ ఓపెన్ కావడంతో యాదిరెడ్డి స్వల్పగాయాలతో బయటపడ్డాడు. గాయపడిన యాదిరెడ్డిని చికిత్స నిమిత్తం జనరల్ ఆస్పత్రికి తరలించారు. ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

## ప్రహరీ లేక అవస్థలు



బల్మూర్: మండల కేంద్రంలోని గ్రంథాలయానికి ప్రహరీ లేక పోవడంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తుండటంతో దుర్వాసనతో వెదజల్లుతోందని పాఠకు లు వాపోతున్నారు. దీంతో పాటు ప్రభుత్వ కార్యాలయాల పనుల కోసం వచ్చే ప్రజలు గ్రంథాలయం వెనకాల మూత్రవిసర్జన చేస్తుండటంతో కంపు కొడుతోందని విచారం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పాలకు లు స్పందించి గ్రంథాలయం ప్రహరీ నిర్మించి విద్యుత్ సౌకర్యం కల్పించాలని పాఠకులు కోరుతున్నారు.

## ఇసుక టిప్పర్ల పట్టివేత

కల్వకుర్తి టౌన్: అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్లను ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని నూతన జాతీయ రహదారి బైపాస్ రోడ్డులో కుర్మిద్ద రోడ్డు వద్ద వంగూర్ మండలం మిట్టసదగోడు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించారు. టిప్పర్లను సీజ్ చేసి యజమానులు సురేష్, సుదర్శన్‌లపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా లింగామసంద్ మఠం వార్షికోత్సవం



వెల్దండ: మండలంలోని దుబ్బతండాలో లింగామసంద్ మఠం ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తండావాసులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యాలను సమపర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తుల్జా భవాని సేవా సమితి, జర్పుల బ్రదర్స్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన చేశారు. జర్పుల నానక్‌రామ్, ఫకీరనాయక్, ఉమాపతి, అమర్‌సింగ్, శంకర్, సీఐ హనుమంతు, రాజారామ్, డాక్టర్ శివరాం, చందు, గ్రామస్తులు తుల్జానాయక్, శ్రీను, దేశ్యా, పవన్, ఈశ్వర్, తదితరులు ఉన్నారు.

## ప్రమాదకరంగా కాల్వ



తాడూరు: మండల కేంద్రం నుంచి మేడిపూర్ మీదుగా కల్వకుర్తి, హైదరాబాద్‌కు వెళ్లే ప్రధాన ఆర్అండ్‌బీ రోడ్డు పక్కన ఉన్న కాల్వ ప్రమాదకరంగా మారింది. గతేడాది సాగునీటి కోసం రైతులు కేఎల్ఐ కాల్వను తవ్వారు. 20 రోజుల కిందట గుర్తు తెలియని వ్యక్తులు కాల్వ పక్కన ఉన్న మొక్కలకు నిప్పుపెట్టడంతో కాలి బూడదయ్యాయి. దీంతో ఆ దారిగుండా వెళ్లే ప్రయాణికులకు కాల్వ కనిపించకపోవడంతో వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాల్వను మట్టితో పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## మన్ కీ బాత్‌కు హాజరైన ఆచారి

కల్వకుర్తి రూరల్: దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆదివారం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆచారి హాజరయ్యారు. మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మరాశి పల్లి బూత్ 84 దళిత మోర్చా అధ్యక్షుడు పానుగంటి శివ నివాసంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఉగాది వేడుకలను కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుర్గాప్రసాద్, పట్టణ అధ్యక్షుడు బాబీదేవ్, నరసింహ, రాఘవేంద్ర గౌడ్, శేఖర్ రెడ్డి, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న క్రికెట్ పోటీలు

లింగాల: మండలంలోని అంబట్‌పల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు రెండోరోజు ఆదివారం కొనసాగాయి. విజేతలకు సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి మొదటి బహుమతి రూ.8 వేలు, రెండో బహుమతి రూ.5 వేలను బీఆర్ఎస్ నాయకులు బాబు సమకూర్చారు. క్రీడాకారులకు ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు.

## అలరించిన కవి సమ్మేళనం

కల్వకుర్తిరూరల్: ఉగాది పండుగను పురస్కరించుకొని కల్వకుర్తి సాహితీ సమితి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో నిర్వహించిన కవి సమ్మేళనం అలరించింది. పలువురు కవులు పాల్గొని కవితలు వినిపించారు. ఉగాది పండుగ గొప్పతనాన్ని తమ కవితల ద్వారా ప్రేక్షకులను ఉత్సాహపరిచారు. ఆలయ చైర్మన్ మనోహర్ కవులను సన్మానించి మెమెంటోలతో బహూకరించి సన్మానించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రెటరి హరికృష్ణ, శీనయ్యగౌడ్, కవులు పాల్గొన్నారు.

